www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 07, నవంబర్ 2024 పేజీలు: 04



# హనుమాండ్ల తిరుపతిరెడ్డి అను నేను..



## పెద్దమ్మ ఝాన్సీరెడ్డి అడుగుజాడల్లో.. యువతరానికి స్ఫూర్తి తిరుపతిరెడ్డి..

- రాజేందర్ ఝాన్సీరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సేవలో తనదైన ముద్ర
- ప్రజాసేవలో యువతకు ఆదర్శం..
- నేడు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం..

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)–నవంబర్ 06:

ఎలాంటి సమస్యనైనా చిటికెలో పరిష్కరించే అపార మేధస్సు అతని సొంతం మృదు స్వభావి, అపార జ్ఞానం, సేవ దృక్పథం,సద్గుణాల కలయికే తిరుపతిరెడ్డి. హనుమాండ్ల రాజేందర్ ఝాన్సీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధిగా ఎన్నో సేవలు అందించిన ఎక్కడ హుందాతనాన్ని కోల్పోలేదు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గెలుపుకు కృషి చేసిన తను తనలాగే ఉన్నాడు. తప్ప ఎక్కడ అతి కనిపించనీయలేదు.అందుకే అతన్ని వినయశీలి అని అతని ఆత్మీయులు తెగ మెచ్చుకుంటారు. అనుకోకుండా అతను ఎదురుగా కనబడితే బంగారం తమ కళ్ళెదుట కనిపించినంతగా సంబర పడతారు అతని అభిమానులు. పాలకుర్తి మిగతా 2లో..



## సివిల్ సప్లయ్ డిఎం ఇర్ఫాన్‌ను సస్పెండ్ చేయాలి

- అవకతవకలపై ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్
- అయినా మారని ఆయన తీరు.. వనపర్తిలోనూ అవినీతి జోరు
- ప్రభుత్వం బదిలీ చేసినా ఉత్తర్వులు బేఖాతరు..
- నిబంధనలకు విరుద్ధంగా విధుల నిర్వహణ
- ఇర్ఫాన్ అవినీతిపై ఉన్నతాధికారులకు ఫిర్యాధు చేస్తాం
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్

2లో..







# హనుమండ్ల తిరుపతిరెడ్డి అనే నేను..



(మొదటిపేజీ తరువాయి..)

నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం రాత్రింబవళ్లు నిరంతరంగా శ్రమిస్తున్న ఎమ్మెల్యేకు తోడ్పాటు అందిస్తూ, పాలకుర్తి కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాజకీయ వారసుడిగా ప్రజా సేవకుడిగా పేరు తెచ్చుకున్నాడు.మాటల్లో మంచితనం, ప్రతి అడుగుల్లో ఆత్మస్థైర్యం యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న హను మాండ్ల తిరుపతిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో నిలిచి నేడు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు..

## కుటుంబ నేపథ్యం..

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని చర్లపాలెం గ్రామంలోని రైతు కుటుంబంలో జన్మించాడు. హనుమండ్ల లక్ష్మారెడ్డి పద్మ దంపతుల ఇద్దరు సంతానం కాగా మొదటి సంతానమే తిరుపతి రెడ్డి. రెండో సంతానం కల్పన రెడ్డి. తిరుపతి రెడ్డి 1982లో జన్మించాడు. భార్య సరిత రెడ్డి, పిల్లలు నైనిక రెడ్డి యువన్ రెడ్డి.



## విద్యాభ్యాసం..

తన స్వగ్రామం చెర్లపాలెం ప్రాథమిక పాఠశాల్లో తన విద్యాభ్యాసం ప్రారంభించారు. పదో తరగతి విద్యా భారతి హైస్కూల్, ఇంటర్మీడియట్ మహాత్మా జూనియర్ కళాశాల తొర్రూరు డివిజన్ కేంద్రంలో పూర్తి చేశారు. హనుమకొండ ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పట్టా పొందారు.సాఫ్ట్ వెర్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అనంతరం టిఈఎస్, ఐబీఎం,యాక్సెంచర్ ఇలాంటి పలు సంస్థల్లో టీంలీడర్,మేనేజర్ పనిచేశారు.

## తాత మాధవరెడ్డి ఔన్నత్యం..

తిరుపతి రెడ్డి పదహారేళ్ల ప్రాయంలోని తండ్రి లక్ష్మారెడ్డి కాలం చేశాడు. తాత మాధవ రెడ్డి సంరక్షణలో పేదల కష్టాలను చూస్తూ పెరిగాడు. మాధవరెడ్డి చర్లపాలెం తోపాటు గోపాలగిరి, వెంకటాపురం గ్రామాల్లో పోలీస్ పటేల్, విలేజి రెవెన్యూ అధికారిగా 40ఏళ్ల పాటు ప్రజలకు సేవలు అందించాడు. ప్రతి ఒక్కరు తనను తాను అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం సోపానం కావాలని ఆనాడే ఆకాంక్షించారు. దళిత కులాలు ఆర్థిక స్తోమత పెంచేలా అసైన్ ల్యాండ్స్ వారి పేరిట పట్టాలు చేసి ఔన్నత్యం చాటుకున్నారు.రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ నాయకత్వంలోని రజాకార్ల సైన్యంను గడగడలాడించాడు.

## హనుమాండ్ల రాజేందర్ ఝాన్సీరెడ్డి సేవా స్ఫూర్తి..

పెదనాన్న పాపిరెడ్డి కుమారుడైన అన్న డాక్టర్ రాజేందర్ రెడ్డి కార్డియాలజిస్ట్గా అమెరికాలో స్థిరపడగా వదినమ్మ ఝాన్సీ రెడ్డి రియల్ ఎస్టేట్ రంగంలో మహిళగా తన సత్తా చాటింది. రాజ్ ప్రాపర్టీస్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను స్థాపించి అగ్రరాజ్యం అమెరికాలో నిలదొక్కుకుంది. అంతర్జాతీయంగా ఉన్న తెలుగు మహిళల కోసం ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ తెలుగు అసోసియేషన్ (వేటా) సంస్థను స్థాపించి సేవలందించింది. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే తపనతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం, తొర్రూరు డివిజన్తో పాటు చెర్లపాలెం, గోపాలగిరి గ్రామీణ ప్రాంతాల్లో కోట్లు వెచ్చించి ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు నిర్మించారు.పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందజేశారు. ఇదంతా చూస్తూ వారి సేవలో





తరించి వారి ప్రతినిధిగా ఎదిగాడు.హనుమాండ్ల రాజేందర్ ఝాన్సీ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. సేవ స్ఫూర్తి కొనసాగిస్తూ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మన్ననలు పొందారు. అదే వరవడిని కొనసాగిస్తూ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రజల అభివృద్ధి ప్రదాతగా నిలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.





విలువలతో కూడినదే

# వైద్య వృత్తి

- వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వైద్య విద్య మానవత్వ విలువలతో కూడిన ఉన్నత వృత్తి అనీ ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం వైద్యకళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సర నూతన విద్యార్థులు వారి తల్లిదండ్రులు,కళాశాల బోధన సిబ్బంది పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదల, నిజాయతీతో వైద్య విద్యనభ్యసించి భవిష్యత్తులో మానవత్వ విలువలు, కల్పనత్వం వైద్య వృత్తిలో నిష్ణాతులవ్వాలని ఆకాంక్షంచారు. ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న వనపర్తి వైద్య కశాశాలలో సీటు సాధించడం అదృష్టంగా భావించాలన్నారు. గాంధీ,ఉస్మానియా వంటి పేరు మోసిన కళాశాలలో తమకు సీటు రాలేదని దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. 2022 సంవత్సరం లో ప్రారంభమైన వనపర్తి వైద్య కశాశాల నేషనల్ మెడికల్ కౌన్సిల్ చే వరుసగా గుర్తింపు పొందిందని, వైద్య విద్యకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గత మూడు సంవత్సరాలుగా దేశం నలుమూలల వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ప్రభుత్వ జిల్లా అసువత్రి పర్యవేక్షకులు డాక్టర్ రంగా రావు,ఆనాటమి హెచ్ఓడి, వైస్ ప్రిన్సిపల్ రోహిణి దేవి, కళాశాల ప్రొఫెసర్ లు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉమామహేశ్వరంలో జరిగే నిత్య అన్నప్రసాదానికి బీరం రాజేశ్వర్ రెడ్డి విరాళం

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-నవంబర్ 6:**

శ్రీశైలం ముత్తారం అయినా శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన క్షేత్రం రంగాపురం గ్రామంలో జరిగే నిత్య అన్నదాన కార్యక్రమానికి నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం పులిజాల గ్రామస్తులైన ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బేరం మాధవరెడ్డి అన్న కుమారుడైన వీరం రాజేశ్వర్ రెడ్డి ధర్మాపతి వీరం మాధవి వారి కుమార్తె అచ్యుతతో కలిసి 25వేల 116ల రూపాయలను ఆలయ ఏవో శ్రీనివాస్ డైరెక్టర్ పవన్ కుమార్ విరాళంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బీరం మాధవరెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈబీ నెంబర్లను స్టిక్కర్లపై తప్పనిసరిగా వేయాలి

**ప్రతి ఇంటిపై స్టిక్కర్ కనపడే విధంగా అంటించాలి**

**పాత మ్యాప్ ఆధారంగా కొత్త మ్యాప్ ను రూపొందించుకోవాలి**

**ప్రతి ఇల్లు నమోదు కావాలి : జిల్లా కలెక్టర్**

పాలకుర్తి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 06



సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ విశ్లేషణ సర్వే కొరకు జిల్లాలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే తీరు ను కలెక్టర్ పాలకుర్తి మండల కేంద్రంలోనూ, లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలోని పర్యటించి పరిశీలించారు. సుమారు 150 ఇళ్ళకు ఒక ఎన్యూమరేటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నందున ప్రజలు సహకరించాలన్నారు. సర్వే చేసినట్లుగా ప్రతి ఇంటిపై తప్ప సరిగా స్టిక్కర్ని అంటీంప చేస్తామన్నారు. సర్వేకు కావలసిన పత్రాలను ముందుగా సిద్ధం చేసి ఉంచుకోవాలని తెలియజేశారు. ఈనెల 6, 7, 8 తేదీలలో సర్వే జరుగుతున్నందున ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలను తెలియజేయాలన్నారు. 9వ తేదీ నుండి సర్వేపారం తో ప్రతిఇంటికి వచ్చిసమగ్రంగా సామాజిక కుటుంబ వివరాలను నమోదు చేస్తామన్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వే కొరకు 2000 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ ఆర్డిఓ సుశీల తాహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాములు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు జిరాక్స్ మిషన్ అందజేత

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) నవంబర్ : 6

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లింగాపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో డాక్టర్. అరవింద్ కుమార్ సార్ ప్రత్యేకమైన ధన్యవాదములు మా పాఠశాలకు విద్యారు ధ లకు ఉపయోగపడే జిరాక్స్ మిషన్ ను అందించడం జరిగింది ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందర్ సార్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించడం జరిగింది. ఉపాధ్యాయులు దేవిదాస్ సార్, రతన్ సార్ ,శ్రీరామ్ సార్ ,విజయలక్ష్మి మేడం, సి ఆర్ పి హను మాన్లు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు విద్యార్థులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా గ్రామ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తూ డాక్టర్ అరవింద్ కుమార్ మీకు ధన్యవాదములు తెలియజేశారు.

# దివ్యాంగుల భవిష్యత్తుకు ఇదే మంచి సమయం

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగుల వాటా తేలాల్సిందే**

**- అడ్వకేట్ రాజేష్ రాథోడ్**

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భారత్ నవంబర్ 6



తెలంగాణ దివ్యాంగుల ప్రజానీకానికి తెలియచేయడం ఏమనగా అచ్చంపేట (అమ్రాబాద్) ప్రాంతానికి చెందిన అడ్వకేట్ కేతావత్ రాజేష్ రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నవంబర్ 6 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ, జనాభా గణాంకాల్లో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. కాబట్టి ప్రతీ దివ్యాంగ సోదరులు గ్రహించవలసిన కొన్ని ముఖ్య విషయాలు, అనగా అప్లికేషన్ ఫామ్ లో సీరియల్ నెంబర్ 13 లో గ్రామంలో ఉన్న ప్రతీ దివ్యాంగ కుటుంబాల సభ్యుల పేర్లు, వారి పూర్తి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఇలా కుటుంబంలోని ప్రతీ ఒక్కరూ నమోదు చేయించుకోవడం వల్ల దివ్యాంగుల మొత్తం జనాభా లెక్క ఎంత ఉందో తేలుతుంది. రాబోయే రోజుల్లో ఈ సర్వే ద్వారా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా మన లెక్క తేల్చుకునే అవకాశం రాబోతుంది. యావత్ తెలంగాణ దివ్యాంగుల సమాజం ప్రతీ ఒక్కరూ సర్వే పట్టికలో సీరియల్ నంబర్ 13 లో పేర్కొన్న విధంగా ప్రతీ దివ్యాంగ సోదరులు మర్చిపోకుండా మీ యొక్క వివరాలను నమోదు చేసుకోగలరు అని కోరారు. 78 యేళ్ళ స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్నది కేవలం దివ్యాంగుల సమాజమేనని, అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్న సందర్భాలు కోకొల్లలు, ప్రతీ సారీ రాజకీయంగా మన దివ్యాంగుల ఓటు బ్యాంకును, మన కుటుంబాల ఓటు బ్యాంకును వాడుకుని రాజకీయ నాయకులు రాజ్యాన్ని ఎలుతున్నారు. కానీ ఎన్నికల తర్వాత దివ్యాంగులను, వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం కూడా చేయడంలేదు. ఇంకా ఎన్నేళ్ళ రాజకీయ నాయకులకు బానిసలుగా ఉందాం...?

ఇక చాలు ఇదే మనకు మంచి సమయం, మన లెక్కనే మన భవిష్యత్తు – మన రాజకీయ బలం ఇదే సర్వే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కూడా మనకు రాజ్యాధికారం పొందే సర్వే అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నవంబర్ 6 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ, జనాభా గణాంకాల్లో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. 78 యేళ్ళ వివక్షను నిర్మూలించాలి అంటే ఇకనైనా దివ్యాంగుల సమాజం రాజ్యాధికారానికి పోరాటం చేయకుంటే యావత్ దివ్యాంగుల సమాజం తన ఉనికిని కోల్పోయే పెను ప్రమాదం ఉంది, కాబట్టి ప్రతీ దివ్యాంగ సోదరులు మర్చిపోకుండా సర్వే కు సహకరించి మీ వివరాలు నమోదు చేయించుకోవాలని చట్ట సభల్లో దివ్యాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు పొందే సువర్ణావకాశంను నిర్లక్ష్యం చేయవద్దు అని పిలుపునిచ్చారు.



# సైబర్ నెరగాళ్లు సిబిఐ ఐపీఎస్ ల పేర్లతో ఫేక్ కాల్స్

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆరు భరత్ నవంబర్ 6

సైబర్ నేరగాళు నూతన పద్ధతులను అవలంబిస్తూ పలువురికి ఫేక్ కాల్ చేస్తూ డబ్బులు సునాయాసంగా వసూలు చేస్తున్న దందా నల్లమలలో జోరుగా సాగుతుంది.గత కొద్ది రోజులుగా అచ్చంపేట నియోజకవర్గంలో సీబీఐ ఐపీఎస్ ఆఫీసర్ పేరుతో ఈ ఫోన్ నెంబర్ 923196519606 ద్వారా బెదిరింపు కాల్స్ వస్తున్నట్లు పట్టణవాసులు వాపోతున్నారు.బుధవారం అదే నెంబర్ తో సీబీఐ ఐపీఎస్ ఆఫీసర్ అని ట్రూ కాలర్ వస్తూ అచ్చంపేట పట్టణానికి చెందిన కౌన్సిలర్ మనోహర్ ప్రసాద్ కు ఫోను వచ్చింది.అది చూసిన వెంటనే సైబర్ నేరగాళు ఇలా చేస్తున్నారని ఉదయం దిశకు ప్రత్యక్షంగా వచ్చిన ఫోన్ నెంబర్ కాల్ ని చూయించారు.తాను దిశతో మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో చాలా మందికి ఫోన్ బెదిరింపు కాల్స్ వస్తున్నాయని, ప్రజలు కొంత ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**మీ కూతురు డ్రగ్స్ లో పట్టు పడ్డది ?**

సైబర్ నేరగాళు ఏకంగా పోలీస్ ఉన్నతాధికారుల డీపీ ఫోటోలతోనే ఫోన్ చేస్తూ.. పలానా మీ కూతురు డ్రగ్స్ లో పట్టు పడ్డది.లక్ష, యాభై వేలు 923196519606 ఈ నెంబర్ కు పంపిస్తే గుట్టు చప్పుడు కాకుండా కేసును మాఫీ చేస్తామంటూ ఫోన్లు చేస్తున్నారని తెలిసింది.అచ్చంపేట పట్టణంలో చెందిన ఒక మేస్త్రి కూతురు డ్రగ్స్ తో పట్టు పడ్డదని, వెంటనే 50 వేలు పంపించాలని ఫోన్ చేసి చెప్పారు.దీంతో ఆందోళన చెందిన మేస్త్రి పట్టణంలోని ఆ విద్యార్థిని చదువుతున్న కళాశాలకు పరుగు పరుగున వెళ్లి తన కూతురు ఉందా లేదా అనే విషయాన్ని నిర్ధారణ చేసుకున్నారు. అలాగే మరో దివ్యాంగ మహిళకు సైబర్ నేరగాళు ఫోన్ చేసి పై విధంగానే బెదిరించడంతో లక్ష రూపాయలను వారికి పంపించి.. తాను మోసపోయిన విషయం ఆలస్యంగా తెలుసుకున్నట్లు పట్టణంలో చర్చ జరుగుతుంది.

**ఆ నెంబర్ కు 12 అంకెలు.. జాగ్రత్త పడండి**

అన్ని ఫోన్ నెంబర్ అంకెలు 10 ఉంటే సైబర్ నేరగాల్లది 12 అంకెలతో ఫోన్ నెంబర్ వస్తున్నది. 923196519606 నెంబర్ ను పరిశీలించినట్లయితే 12 అంకెలు ఉన్నాయి.ఏకంగా పోలీసు ఉన్నత అధికారుల డీపీ ఫోటోలతో ఫోన్ వస్తుండడంతో కొన్ని సందర్భాలలో నిజమే అయి ఉంటుందని ప్రజలు అందులో చెందుతున్నారు.

# పెద్ద వంగర పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 06

పెద్ద వంగర మండలం కేంద్రం లోని పాత పోలీస్ స్టేషన్ (రెంటెడ్) న ఇంకొక స్థలానికి మార్చడం జరిగింది. బుధవారం పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకముగా మెలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ జగదీష్, పెద్దవంగర ఎస్.ఐ క్రాంతి కిరణ్,తొర్రుర్ ఎస్.ఐ ఉపేందర్, దంతాలపల్లి ఎస్.పి.రాజు, నర్సింహులపేట ఎస్.ఐ సురేష్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైబర్ జాగ్రత్త సీనియర్ సిటిజన్స్ అవగాహన

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆరు భరత్ నవంబర్ 6




అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్ బి కే ఫంక్షన్ హాల్ లో డీఎస్పీ శ్రీనివాస్ , సీఐ రవీందర్, శంకర్ నాయక్ స ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ జాగృతి సీనియర్ సిటిజన్స్ కార్యక్రమం.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎస్ఐలు, అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు, సీనియర్ సిటిజన్స్ పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలను లక్షంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. రకరకాల పేర్లతో ఏమార్చి ప్రజలను దోచుకుంటున్నారు.బ్యాంకులు, క్రెడిట్ కార్డులతో మోసాలకు పాల్పడుతూ భారీగా డబ్బులు కొట్టేస్తున్నారు.ప్రభుత్వ పథకాల పేర్లతోనూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే మాట ఎక్కువగా వినబడుతోంది. వర్ధమాన్ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్పీ ఒశ్వాల్(82)ను డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి ఆయన నుంచి ఏకంగా 7 కోట్ల రూపాయలు కొల్లగొట్టారు సైబర్ చోరులు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి డయల్ చేయాలన్నారు.

## పాలకుర్తి సోమన్న ఆలయానికి కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు, కొబ్బరి చిప్పల వేలం ద్వారా

# రూ.31,05,000 లక్షల ఆదాయం

**గత ఏడాది కంటే రూ.1,49,000 పెరిగిన ఆదాయం**


ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 06

శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 2024-2025 సంవత్సరం కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కు (అభిషేకం, వాహన పూజ సామాగ్రి మినహాయించి), కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కోసం నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా రూ.31,05,000 లక్షలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. బుధవారం కమిషనర్, దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యాలయం హైదరాబాద్ యందు కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కు (అభిషేకం, వాహన పూజ సామాగ్రి మినహాయించి) బహిరంగ వేలం పాట నిర్వహించారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి



మండలం మాలిపురం గ్రామానికి చెందిన వందన సోమయ్య రూ.25,50,000 లక్షల హెచ్చు పాట పాడి కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కుదక్కించుకున్నారు. గత ఏడాది కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు ద్వారా రూ.25,05,000 ఆదాయం రాగా ఈ ఏడాది అధనంగా రూ.45,000 ఆలయానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు. పాలకుర్తి మండల కేంద్రం చెందిన రంప నరేందర్ కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కోసం రూ.5,55,000 లక్షల హెచ్చు పాట హక్కు దక్కించుకున్నారు. గత ఏడాది కంటే అదనంగా రూ.1,04.000 ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. సరైన పాట రాకపోవడంతో తలనీలాలు వేలమును వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం జరిగితే సహించం



**నియోజకవర్గల పెంపులో ముద్దం నరసింహ యాదవ్ ఎమ్మెల్యే కావడం ఖాయం.**

**కులగనణన సర్వేలో కొంత డేటా పై బీసీలకు అన్యాయం జరుగుతుందని అనుమానం**

**చరిత్రలో ఎన్నడు లేని విధంగా మన సంస్కృతి సంప్రదాయాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పర్మిషన్లు ఏంటి ?**

**ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ నవంబర్ 06:

సమగ్ర కులగణన సదస్సు ను అన్ని కులాల నాయకులను మేధావులను ఆహ్వానించి నిర్ణయం తీసుకోవాలని, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ... కులగణన సర్వేలో ఇంట్లో ఎన్ని వస్తువులు ఉన్నాయి, ఎంత పొలం ఉంది, బ్యాంకు అకౌంట్ ఇలాంటివి తీసుకోని బీసీలను రిజర్వేషన్ కు దూరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని తనకు అనుమానం వస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తే, చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగ, మన సంస్కృతి సంప్రదాయాల పండుగలకు కూడా పర్మిషన్లు తీసుకోవాలని ప్రజలను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల కల కులగణనను స్వాగతిస్తున్నామని, కానీ తనలాంటి శాసనసభ్యులకు కూడా సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం బీసీలను వెనుకకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. కులగణనలో బీసీలకు అన్యాయం జరిగితే బీసీల పక్షాన బిఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, గడ్డం నర్సింగ్ రావు, మన్నె ఉదయ్ యాదవ్, సయ్యద్ ఇజాజ్ భాయ్, ఇర్ఫాన్ బాయ్, మేకల హరినాథ్, లలిత, మక్కల సత్యనారాయణ, రాజు యాదవ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్తీకమాసం ఎంతో పవిత్రమైంది



**శ్రీ దేవి పోచమ్మ శివలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 06:

కార్తీకమాసం ఎంతో పవిత్రమైనదని, భక్తులందరూ మిస్టర్ నియమాలతో అమ్మవారిని ప్రార్థించాలని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్పల్లి చిన్నతోకట్ట సంజీవయ్య నగర్ వీకేర్ సెక్షన్ లోని శ్రీ దేవి పోచమ్మ శివలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి నుండి కార్తీక మాస పూజలు ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులతో కలిసి ఆకాశ దీపాన్ని వెలిగించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... పవిత్ర కార్తీక మాసములో భక్తులు భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో పూజలు వ్రతాలు, ఉపవాసాలు, వనభోజనాలతో భక్తి పారావస్యంతో శివ కేశవులను పూజిస్తారని తెలిపారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ మాసంలో దేవుళ్ళని పూజించి కరుణ కటక్షాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అశోక్ కుమార్, నగేష్, యాదవ రావు, వెంకటేశ్వర్, సిద్దార్థ్, సువర్ణ, గౌరీ, లక్ష్మి, పుష్పలత, విజయాలక్ష్మి, కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి

రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోలా సంపత్ అనూష ల కూతురు రవిత్రేణి నూతన వస్త్ర ఫలపుష్పలంకరణ కార్యక్రమం లో పాల్గొని ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# సమతా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 06



స్థానిక పట్టణ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో ఈరోజు న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ రఘునాథరెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఎస్ఐ రాంజీ నాయక్ , ఎఎస్ఐ ప్రభాకర్ రెడ్డి,హరి బ్రహ్మచారి,కానిస్టేబుల్ నరసమ్మ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకన్న సార్ మాట్లాడుతూ విద్యార్థినులందరికీ సైబర్ క్రైమ్ సోషల్ మీడియా ద్యారా జరిగే ఇష్యూస్ మరియు చిన్న వయసులో జరిగే వివాహముల గురించి, వివాహం జరిగిన తర్వాత సమస్యలు గురించి వివరించడం జరిగినది.ఎస్ఐ రాంజీ నాయక్ మాట్లాడుతూ విద్యార్థినిలకు రోడ్డు భద్రత గురించి,డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని,యువత డ్రగ్స్ మరియు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి అని సూచించారు . ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే ఒక గంటలోపు 1930 కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే సైబర్ నేరాల నుండి కాపాడవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ పిఓ రామకృష్ణ ,విద్యార్ధులు పాల్గొనడం జరిగినది.

# వివాహాది శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు

**తొర్రూర్ డిపో మేనేజర్ వి. పద్మావతి**

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 06



కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా శుభకార్యాలు నిర్వహించుకునే వారి సౌకర్యం అద్దె ప్రాతిపదికన అతి తక్కువ ఛార్జితో ఎక్కువ సురక్షితంగా ఆర్టీసీ బస్సులను వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తొర్రూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి. పద్మావతి తెలిపారు. అంతేకాకుండా అవకాశాన్ని విహారయాత్రలకు కూడా ప్రజలు సద్వినియోగం చేసుకొని ఎస్టిఐ రజిత సెల్ 7032182456 నెంబర్ కు సంప్రదించవచ్చని డిపో మేనేజర్ వి.పద్మావతి కోరారు.